జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 4 | జనవరి | 2025 ◆ పేజీలు : 7

# నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల క్రైమ్ జనవరి 03 ప్రజా జ్యోతి:**

జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో

మిగతా 2 లో...



# నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా

### ఆశీర్వదించండి...పనిచేసి చూపిస్తా

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 3, (ప్రజాజ్యోతి)**

నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తనని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆశీర్వదించాలని,పనిచేసి చూపిస్తానని పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో బాగంగా నరేందర్ రెడ్డి సరస్వతీ దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో...

## గ్రామాలలో రుణమాఫీ లిస్టు పెడతాం

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

# అసత్యాలు ప్రచారం మానుకోండి

**సుల్తానాబాద్ జనవరి 3 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లి గ్రామం నుండి సాంబయ్య పల్లి గ్రామం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తూ ఉనికి కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. దాదాపు ఒక్కో గ్రామంలో 80 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.త్వరలోనే అన్ని గ్రామాల్లో లబ్ధిపొందిన రైతుల జాబితాను కూడా డిస్ప్లే చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఒక వైపు రుణమాఫీ పొందిన బీఆర్ఎస్ లీడర్లే రుణమాఫీ జరగలేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.ప్రజలకు నిజనిజాలు అన్నీ తెలుసునని ఆయన స్పష్టం చేశారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 5 వందల చొప్పున చెల్లించిన

మిగతా 2 లో...

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ఒక టిఎంసి నీటికి గోదావరిలోకి విడుదల చేయాలి

### –ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి (జనవరి 03)ప్రజా జ్యోతి :**

గోదావరి లిఫ్ట్ల పైన ఆధారపడి సుమారు 25వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగు అవుతుండగా కొన్ని అనుకొని పరిస్థితుల కారణంగా గోదావరిలో నీరు లేక సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి గురువారం రోజున గోదావరిని,లిఫ్ట్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకూడదనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నీ వారి రెసిడెన్సీలో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసినారు.గోదావరిలో ఒక టిఎంసి నీటికి విడుదల చేయాలనీ

మిగతా 2 లో...

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి

### ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలు



**జగిత్యాల బ్యూరో జనవరి 3 ప్రజా జ్యోతి:**

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు.భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు.అనంతరం మహిళ ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ లకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు బి ఎస్ లత,ఏవో, హన్మంతు రావ్, ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్, డిఇఓ, రాము, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్యాలు ప్రచారం మానుకోండి

(మొదటి పేజీ తరువాయి...)

ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు దామోదరావు చిలక సతీష్ బండారి రమేష్ కోట రాంరెడ్డి సత్యనారాయణ కల్లెపల్లి జానీ రాజకుమార్ గుజ్జేటి వెంకన్న తోపాటు ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు గర్వపడుతున్నానని, పట్టభద్రులకు సేవ చేసుకునేందుకు అవకాశం వచ్చిందని,వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పట్టభద్రులు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు నెలకొల్పి 35 సంవత్సరాలు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేస్తూ, వారి ఉన్నత జీవితానికి కృషి చేస్తున్నానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగుల తరఫున గొంతుకనై పని చేస్తానని అయిన పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేలా ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులు అధైర్య పడవద్దు అని, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థితికి రావాలని ఆయన సూచించారు. పట్టభద్రుల కోసం, నిరుద్యోగుల సంక్షేమ కోసం ఎల్లప్పుడు ముందుంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు అక్కపాక తిరుపతి,బాపు గౌడ్, దహగం శ్రీనివాస్,న్యాయవాదులు సతీష్,అంజన్న,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతు రాజు సమ్మయ్య, పాత్రికేయులు గడిపెల్లి అజయ్,మాజీ సర్పంచ్ నారాయణ,విద్యార్థి నాయకులు బెజ్జంకి డిబంగర్, అర్ల సందీప్, చిల్లప్ప గారి సునీల్, ఉపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సీనియర్ అధ్యాపకులు లక్ష్మిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఘనంగా శాలు

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.వతో సన్మానించి సత్కరించారు.

## ఉచ్చిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



*జగిత్యాల టౌన్, జనవరి 3, ప్రజా జ్యోతి.*

జగిత్యాల పట్టణ జమాతే ఇస్లామి ఇహింద్ కార్యాలయం లో జమాతే ఇస్లామి ఇహింద్ ఆద్వర్యంలో 9వ ఉచిత కుట్టు మిషన్ లో శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . అనంతరం 2025 క్యాలండర్, డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇమాధ్ ఉద్దీన్, షోయబ్ ఉల్ హక్, అహమ్మద్, జావేద్, సయ్యద్ గౌస్, ఇర్షాద్, మహేష్, తస్కీమ్, మహిళలు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ఒక టిఎంసి నీటికి గోదావరిలోకి విడుదల చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నది పైన సదర్మాట్ వద్ద గేట్ల నిర్మాణం కారణంగా ధర్మపురి, జగిత్యాల నియోజకవర్గాల ప్రాంతాలకు గోదావరి నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గెట్లతో నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయడం వల్ల మా ప్రాంతంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కింలకు నీరు అందక 16 గ్రామాలకు చెందిన సుమారు 25 వేల ఎకరాల భూమినీ సాగు చేసుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గుర్తై నష్టపోవడం జరుగుతుందని, క్షేత్ర స్థాయిలో ఇట్టి పరిస్థితి స్వయంగా సమీక్షించి ఒక టిఎంసి నీటికి గోదావరి నదిలో విడుదల చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ వారికి వినతి పత్రాన్ని ఇవ్వండం జరిగిందని, దానికి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## బెస్ట్ లెక్చరర్ గా అవార్డు స్వీకరించిన రచన



*జగిత్యాల బ్యూరో జనవరి 3 ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందపల్లి లో నివాసం ఉంటున్న గగడం రచన కు శుక్రవారం హైదరాబాదులో రవీంద్ర భారతిలో బెస్ట్ లెక్చరర్ గా అవార్డు వార్డ్ స్వీకరించింది. హైదరాబాదులో రవీంద్ర భారతిలో మంజరి అధ్యక్షతన జరిగిన సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా రవీంద్ర. భారతి అవార్డు స్వీకరించారు. అవార్డు సేకరించిన రాసిన కు మిత్రులు బంధువులు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు

## నీటి పారుదల , వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారుల ను కలిసిన జగిత్యాల టిఎన్జిఒ సంఘం.



*జగిత్యాల జనవరి 3 ప్రజా జ్యోతి:*

జగిత్యాలలో నీటి పారుదల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ కే.నారాయణ రెడ్డి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్ గార్లను టిఎన్జిఒ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి వివిధ శాఖా పరమైన అంశాలు జిల్లా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ జేఏసీ నాయకులు రాజేశం, టిఎన్జీవో నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రాజేందర్, రాములు, విజయ్ కుమార్, ప్రసాద్, శైలజ, ఇంద్రజ, సుగుణాకర్, మధుకర్, హకీమ్, హరి ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గల్ఫ్ గంగపుత్ర ఐక్యవేదిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

*జగిత్యాల టౌన్, జనవరి 3, ప్రజా జ్యోతి.*

జగిత్యాల గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆఫీస్ నందు శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ వందల ఏళ్ళ చరిత్ర గల దేవాలయం గంగపుత్రుల కులదైవం క్యాలెండర్ ఆవిష్కరణ గ్రామాలు : బెస్తపల్లి, మంథని, జిల్లా పెద్దపల్లి ఇట్టి కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షులు సముద్రాల తిరుపతి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ డైరెక్టర సముద్రాల రూప ఎల్లా శ్రీనివాస్ ఆరుమూల శ్రీనివాస్ పరె శంకర్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు బద్దెల గంగరాజు గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పల్లికొండ తిరుపతి గుమ్మల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**సుల్తానాబాద్,జనవరి 3 (ప్రజా జ్యోతి ):**

సావిత్రి బాయి పూలే 192 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లా కందారా తాలూక లోని నయాగావ్ గ్రామంలో జన్మించారు. సావిత్రి బాయి పూలే భారతదేశం లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటు పడిన సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి అని కొనియాడారు.అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని,సామాజిక ఉద్యమకారిణి గా అంతకుమించిన మానవతా వాది గా సేవలందించిన సాహస వీర నారీమణి సావిత్రి బాయి పూలే ఆమె జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఆమె జన్మదినం రోజు మహిళ ఉపాధ్యాయ నీల దినోత్సవం గా జరుపుకోవడం ఆనందనీయమని,తెలంగాణ ప్రభుత్వం అధికారంగా జన్మదినం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చొప్పదండి, జనవరి 3 (ప్రజా తి ):**

చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, యు.వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో 2025 సంవత్సర డి.టి.ఎఫ్. గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి , అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి రాజమౌళి, జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య హాజరైనారు. రాజిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు నెరవేర్చి, కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ఉద్యోగ భద్రత లేని చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులు త్వరగా విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీ.ఏ. లను త్వరగా విడుదల చేయాలని , పూర్తి మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమం లోమండల డి.టి.ఎఫ్. నాయకులు ఏం.శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్ ,కే. శ్రీధర్ రెడ్డి ,పి.వీరేశం, ఎండి షరీఫ్, కృష్ణ ,సత్యనారాయణ, సమత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే



**కరీంనగర్ బ్యూరో,జనవరి 3, (ప్రజాజ్యోతి )**

మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలురూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయిపూలె జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఎదుల్లా రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ 37 వ డివిజన్ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, జిల్లా నాయకులు అనుమల్ల ఉమశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నివాళులు అర్పించినారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండిలోనిడా.బి.అర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగరాజు అద్వర్యంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ మహేష్,మండల అధ్యక్షులు గంగరాజు,జనరల్ సెక్రటరీ లు అరవింద్,క్రాంతి, రాజాలింగం, రత్నం,డేవిడ్, మదు,విజయ్ కుమార్, సుధీర్, లచ్చయ్య, రజాక్, జహంగీర్, లక్ష్మణ్,అంజయ్య,శ్రీనివాస్,ప్రేమ్ కుమార్,ఎల్లయ్య,చిరంజీవి,బాబు,వినయ్,ప్రదీప్,నరేష్,హరీష్,శ్రీనివాస్, రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నేటి కాలంలో ఇంగ్లీషు భాష అత్యవసరం

### ఎంఈఓ దీక్షితుల శ్రీనివాస్




**చొప్పదండి, జనవరి 3 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండి లోని మండల వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల భాష యందు ఇంగ్లీష్ ఒలంపియాడ్, లొకేషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం ఒక కుగ్రామంగా మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అనేటువంటిది అత్యవసరమైనదని తెలియజేశారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ యందు చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల నుంచి శ్రీ రుత్విక్, కైరునిస, బాలికల ఉన్నత పాఠశాల నుంచి భవ్య శ్రీ, కావ్య,మోడల్ స్కూల్ నుంచి గౌతమ్, కేజీబీవీ నుంచి రమ్య, మను శ్రీ ,మొదటి, ద్వితీయ స్థానములకు ఎంపికయ్యారు.వీరు జిల్లాస్థాయిలో పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఇ. ఎల్.టీ. సి. కన్వీనర్ సత్యనారాయణ మూర్తి, ఆంగ్లం ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద, సుధారాణి పాల్గొన్నారు.కాగా తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇ.ఎల్.టీ.సి. , మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఆంగ్లం ఉపాధ్యాయినులు శారద, సుధారాణి లను శాలువాతో సత్కరించారు.

## అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"



**చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్యపల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు.కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షత వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ లింగ వివక్షత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి వివరించారు. పిల్లల పెరుగుదల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయురాలు వసంత, అంగన్వాడి టీచర్ కడారి సరోజ, మంజుల, స్రవంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారిణి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్




**చొప్పదండి,జనవరి3(ప్రజా జ్యోతి ):**

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రేవల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సుమలత, రోజారాణి,ఎస్ పద్మ,వి పద్మ లను హెచ్ఎం సిరిపురం ఆనందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే విధిరాత మారుతుందని నమ్మి 1948 జనవరి 1న బాలికల కోసం పూలే మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. విద్య నేర్పి వివేకవంతులుగా చేసి, చదువు చెప్పి చైతన్యవంతులను చేయాలని పాఠశాల ప్రారంభించారని అన్నారు. మహిళలను ఇంటికి,వంటకి పరిమితం చేసిన ఆనాటి అనాగరిక,అనైతిక, అసమంజ సామాజిక కట్టుబాట్లను ఛేదించి మహిళా విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. వితంతువులకు క్షురకులచే శిరోముండలం చేయడాన్ని నిలిపివేశారన్నారు.వితంతువు లకు పునర్వివాహాలు,కులాంతర వివాహాలు జరిపిందని,భర్త చితికి తానే స్వయంగా నిప్పంటించి సామాజిక సంస్కరణలకు ఆజ్యం పోసిందన్నారు.పూలే విధానాలు మింగుడుపడని వారు ఎన్నో అవమానాలకు అవహేళనలకు గురిచేసినా మొక్కవోని ధైర్యంతో, అచంచల ఆత్మవిశ్వాసంతో పులే వేసిన ఆనాటి ముందడుగు నాడు గృహాలకే పరిమితం చేసిన మహిళలను నేడు గ్రహాంతరాలు దాటి ముందుకు సాగుటకు ఆకాశమంత ఎత్తు నిచ్చెన వేసిందని కీర్తించారు.పూలే జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుటకు అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సునన్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి ):**

రుక్మాపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేశారు. మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి పూల మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కల్నల్ కెసిరావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు




**చొప్పదండి, జనవరి 3 ( ప్రజా జ్యోతి ):**

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. రుక్మాపూ ప్రభుత్వత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ – సైన్సు – డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**చొప్పదండి, జనవరి 3 (ప్రజా జ్యోతి ):**



చొప్పదండి మండలం లోని జెడ్పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునుటి శ్రీధర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని కుల అంతరాలను తొలగించడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గట్టు శ్రీవాణి, మాధవరపు శారద అనే మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, బండపల్లి మల్లికార్జున్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**చొప్పదండి, జనవరి 3 (ప్రజా జ్యోతి ):**



చొప్పదండి పట్టణం లోని గీర్వాణి పాఠశాలలో జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గ ంగ య ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు విద్యాపరంగా వెనుకపాటు పరిస్థితిని, మహిళల హక్కుల పోరాటానికి, స్వతంత్రతకు ఆమె కృషి చేసిందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ అక్షయ, హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**హుజురాబాద్, జనవరి 3, ప్రజా జ్యోతి :**

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన వికాస కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... బ్రాహ్మణ భావాజాలం కలిగి ఉన్న వారందరూ స్త్రీలను విద్యకు దూరంగా ఉంచిన కాలంలో స్త్రీలకు సావిత్రిబాయి పూలే చదువు చెప్పారని వారు అన్నారు. కొంతమంది బ్రాహ్మణులు ఆమెను అనేక విధాలుగా అవమానపరుస్తూ ఎన్ని ఇబ్బందులు గురిచేసిన విద్యను బోధించిన మహానీయురాలని బార్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సందర్భంగా ఉమెన్స్ డేగా ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మనవికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు కొంకటి స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, నాయకులు మొలుగురి ప్రభాకర్, కల్వల మల్లయ్య, ఎండి రఫీ, నారాయణ, రెంటాల రాజ్ కుమార్, అశోక్, భోగం రమేష్, ఇల్లందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో ప్రథమ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

**చొప్పదండి, జనవరి 3 (ప్రజా జ్యోతి ):**

ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 194వ జన్మదినము ను పురస్కరించుకొని పాఠశాల లో పని చేస్తున్న మహిళ ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో, తమలపాకు పూలు పండ్లుతో సత్కరించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి విద్యార్థులు, ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే సేవలు కొనియాడారు. బ్రిటీష్ పాలన కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయి బడుగు, బలహీనవర్గాలకు చెందిన అనేక మంది బాలికల ను చేరదీసి విద్యార్థినిలు గా తను స్థాపించిన పాఠశాల లో చేర్పించుకుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి విద్యాబుద్ధులు నేర్పించి ఇంటికి వెలుగు ఇల్లాలు, మహిళల సాధికారత కోసం, మార్పు కోసం పోరాటం చేసిన విప్లవకారిణి, సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్ కుమార్ , రాజమౌళి, గంగాధర్, హరిత, వెంకటేశ్వరరావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి , అనిత, లక్ష్మి, చంద్రశేఖర్ , పాఠశాల సిబ్బంది విజయ లక్ష్మి , విద్యార్థులు పాల్గోన్నారు.

## జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీ నియామకం



**ముస్తాబాద్ జనవరి 3(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీని నియమిస్తూ నియామక పత్రాలను అందజేసిన జిల్లా అధ్యక్షుడు దండు వినోద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన శీల ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా రంజాన్ నరేష్ ను, మోరాయిపల్లి గ్రామానికి చెందిన మెరుగు నవీన్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా, గూడెం గ్రామానికి చెందిన కోలా అక్షయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, నామాపూర్ గ్రామానికి చెందిన బండిపెల్లి నవీన్ ని కార్యదర్శిగా, చికోడ్ గ్రామానికి చెందిన ఊరడి ప్రశాంత్ నీ కోశాధికారిగా, చిప్పలపల్లి గ్రామానికి చెందిన మేకల లింగం ని సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీ కృష్ణ, తంగళ్ళపల్లి గౌరవ అధ్యక్షుడు ఏగుర్ల ప్రశాంత్, చందుర్తి మరియు రుద్రంగి మండలాల గౌరవాధ్యక్షులు నాగం మురళి, వేములవాడ రూరల్ మండలం ఉపాధ్యక్షులు వంగ మహేందర్ పాల్గొన్నారు.

## నూతన నియామకం



**హుజురాబాద్, జనవరి 3, ప్రజా జ్యోతి :**

బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ హుజూరాబాద్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ తెలిపారు. మండలాధ్యక్షునిగా కాట్రపల్లికి చెందిన పెరుమాండ్ల కోటేశ్వర్ గౌడ్ నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధన కోసం మహనీయుల స్ఫూర్తితో, చిత్తశుద్ధితో కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. వెనుకబడిన కులాల గొంతుకగా బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ కృషిచేస్తుందన్నారు. కార్యవర్గం క్రియాశీలకంగా పని చేస్తూ, బీసీ హక్కుల సాధనలో నిర్విరామ సేవలందించాలని సూచించారు. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కందుకూరి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా కట్ల రవీందర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కోలా సాయికుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్ గా చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తిపాక భావన ఋషి నియమించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు బోయిన సంపత్ ముదిరాజ్, రావుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్(అక్షర క్లబ్) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ముస్తాబాద్ జనవరి 3(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అక్షర క్లబ్ అధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులచేత కొండాపూర్ లోని రెడ్డి సంఘ భవనంలో శుక్రవారం ఉదయం 10:00 నుండి 2 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న 15 మందిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రికి వారి వాహనంలోనే తీసుకొని వెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి, మందులు ఇప్పించి, భోజన వసతి కల్పించి తిరిగి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఎంపీడీవో మరియు గ్రామ కార్యదర్శి మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం





## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.

*కరీంనగర్ బ్యూరో, జనవరి 3, (ప్రజాజ్యోతి)*

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్, ఆర్డీవో,ఎమ్మార్వో ఆఫీస్ ల ముట్టడికి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట వందల మంది విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 5000 కోట్లకు పైగా, జిల్లా వ్యాప్తంగా బీసీ విద్యార్థులకి 131.35 కోట్లు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల జిల్లా మొత్తం 171 కోట్లు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలలో ఫీజు రీయింబర్స్మెంట్ కోసం జిల్లాలో 1.30లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 16,లక్షల 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బిసిల అభివృద్ధి కొరకు ప్రతి యేట బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి 9200 కోట్లు మాత్రమే బీసీ సంక్షేమానికి కేటాయించడం అత్యంత బాధాకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలే 5000 కోట్లకు పైగా పెరుకుపోయి ఉన్నాయని, మరి 9200 కోట్లు బీసీ సంక్షేమానికి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో మందుబాబుల కోసం లిక్కర్ శాఖ మంత్రి ఉన్నాడు కానీ,విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం విచారకరమన్నారు. ఒకవైపు ప్రైవేట్ యాజమాన్యాలు, కాలేజీలో చదివే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి తీసుకొస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏదైనా సర్టిఫికెట్ కావాలన్నా లేదా పై స్థాయి ఉన్నత చదువు చదవాలన్న కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో విద్యార్థులపై భారం పడి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు తెచ్చి మరి కట్టే పరిస్థితి నెలకొందన్నారు. గ్రామీణ, ప్రాంత కళాశాలల యజమాన్యాలకు బకాయిలు అందక ఇబ్బంది పడుతున్నారు.ఒకవైపు ప్రైవేట్ కాలేజీలలో అధ్యాపకుల జీతభత్యాలు, భవనాల కిరాయిలు కూడా చెల్లించలేనటువంటి పరిస్థితిలో కాలేజీ యాజమాన్యాలు ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్న ఫీజు, రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి రాకుంటే మంత్రుల,ఎమ్మెల్యేల కార్యాలయాలు విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూపశ్యామ్, బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, బిసి యువజన సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమ మహేశ్వర్,బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్,మహిళ ఉపాధ్యక్షురాలు గంగాభవాని, బీసీ యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు, బీసీ సంఘం నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం టిబిజికేఎస్ ఆరాటం ....



## ఐ ఎన్ టి యు సి పై అబద్ధపు ఆరోపణలు
## 4గ్యారెంటీలు అమలు అవుతున్నాయి
## త్వరలో మిగిలిన రెండు పూర్తి చేస్తాం
## ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి

*గోదావరిఖని, జనవరి 3 (ప్రజాజ్యోతి)*

సింగరేణిలో తమ ఉనికి కోసం టీబీజీకేఎస్ నాయకులు ఆరాటపడుతున్నారని ఐఎన్టీయూసీసీనియర్ వైస్ ప్రెసిడెంట్ పోగుల ధర్మపురి ఎద్దేవా చేశారు. దీనిలో భాగంగానే తమ యూనియన్ పై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు తాము ఇచ్చిన 6గ్యారంటీలలో ఒకటి కూడా అమలు కాలేదని టీబీజీకేస్ నాయకులు రాజిరెడ్డి అనవసరపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజిరెడ్డి వ్యాఖ్యలు పూర్తి అవాస్తవమని కొట్టిపారేశారు.ఇప్పటికే 4గ్యారంటీలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించామని,కోయగూడెం,తాడిచెర్ల బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకున్నామని,మహిళా కార్మికులకు సూటబుల్ జాబ్ ఇప్పించామని,కార్మికుల సొంతింటి కల నెరవేర్చడం కోసం తాము ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు సంస్థ ఇతర డైరెక్టర్లను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ విషయం పై కసరత్తు జరుగుతుందని వెల్లడించారు. నూతన గనులు ఏర్పాటు చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశామని,అందుకు ఆయన స్పందించి త్వరలో వెంకటపూర్,భూపాల్ పల్లి,ములుగు ఏరియాలలో నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.పదేళ్లపాటు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ నాయకులు కార్మికులకు ఏమి చేయకుండా ఇప్పుడు ఉనికి కోసం ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు.కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తమ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గుర్తింపు సంఘం ఎన్నికలలో టీబీజీకేఎస్ ఓటమి పాలు కాగానే ముఖ్య నాయకులు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి నమ్ముకున్న కార్మికులను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కే.సదానందం,జి.కృష్ణ,లక్ష్మీపతి,వి.దాస్,గడ్డం వెంకటేశ్వర్లు, విజయమోహన్,గుండేటి శ్రీనివాస్, ఆంజనేయులు,బుచ్చిరెడ్డి,నవీన్,సిరిపురం నర్సయ్య, రాజు,బాపు,రవి పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీలలో గెలుపొంది జిల్లాస్థాయి కి ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు



*ముత్తారం జనవరి ,03 (ప్రజాజ్యోతి)*

మండల స్థాయి ఒలంపియాడ్ పోటీలలో కే.జీ.బీ.వి ముత్తారంకు చెందిన విద్యార్థులు మొదటి స్థానంలో ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ కిస్వప్న తెలిపారు. ఎంపికైన విద్యార్థులు మొదటి స్థానంలో పి వర్షిని 9వ తరగతి, ద్వితీయ స్థానంలో కే మయూరి 8వ తరగతి ద్వితీయ స్థానంలో గెలిచరు తెలిపారు. మండల స్థాయిలో ఆంగ్ల ఉపన్యాస పోటీలలో మొదటి స్థానంలో శ్రీనిధి 9 th క్లాస్, ద్వితీయ స్థానంలో ఏ చందన 9 తరగతి గెలిచారని తెలిపారు ముండ స్థాయిలో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మొదటి స్థానాలు ద్వితీయ స్థానాలు గెలుపొందిన విద్యార్థులను కె జి బి వి ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ స్వప్న మరియు ఉపాధ్యాయులు సహిదా, అభినందించినట్లు పేర్కొన్నారు.

# సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి...

### ఉల్లంపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...



*చిగురుమామిడి జనవరి 03(ప్రజాజ్యోతి)*

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.అనంతరం చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు.ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఎక్కడ లేని విధంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఉల్లంపల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధగోని శ్రీనివాస్ గౌడ్,వీరన్న యాదవ్,పోలు స్వప్న,ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,కానవేని శివకుమార్, గంపల శ్రీనివాస్,సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి,సుధగోని రాజు,స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ మసారత్ అలీ,ఉపాధ్యాయులు లావుద్య కాళిదాసు,రచల్ ఇలియాస్ కరుణాకర్,లింగాల రాజు,అంగన్వాడీ టీచర్స్ నర్సింగోజు పద్మ,కోల శారద, బుర్ర శ్రీలత,కొత్తపల్లి సంధ్య,కొత్తపల్లి సుజాత, కానవేని మల్లయ్య,కొత్త తిరుపతి, కొత్తపల్లి వినోద్, నర్సింగోజు విజయ్, కానవేని ఒదయ్య,జేరిపోతుల రాజు, విద్యార్థి విద్యార్థినిలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



గోదావరిఖని, జనవరి 3 (ప్రజాజ్యోతి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం సింగరేణి వారి జీవన్ జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి హాజరై సీనియర్ మహిళా ఉద్యోగి బారుపాటి పార్వతి కి శాలువా కప్పి సత్కరించారు.జ్ఞాపిక బహుకరించారు.సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్జీవన్ ట్రెజరర్ వూట్ల దేవాచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు దేవర శ్రావణ్ కుమార్,బంగారు సారంగపాణి,కావూరి శ్రీహర్ష,ఈ.ప్రవీణ్,ఎస్సిబిసిఇఎ సభ్యులు ఇజ్జగిరి రాజు,కంచర్ల రమేష్,జబ్బర్ మియా,హనుమాన్ దాస్,రమేష్,మాదరావెన తిరుపతి,మేడి తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి 128వ జయంతి వేడుకలు



సుల్తానాబాద్ జనవరి 3(ప్రజా జ్యోతి )

చదువుల తల్లి సావిత్రిబాయి 128వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, ఆరవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, సీనియర్ అంబేద్కర్ నేతలు న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి శ్రీనివాస్, రుద్రారపు నరసయ్య, ఎనగందుల నాంపల్లి, మంథని రమేష్, ఆర్నకొండ నరసయ్య, ఉ స్టెం శ్రీనివాస్, పహీం, రఫిక్, న్యాతరి దేవేందర్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, సావిత్రిబాయి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడంలో సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అంతేకాకుండా సమాజంలోని అంటరానితనం అస్పృశ్యత మొదలగు వాటిని నిర్మూలించేందుకు జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే అహర్నిశలు కృషి చేశారని, చివరికి తమ ప్రాణాలను సైతం జాతికి అంకితం చేశారని వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్..

సుల్తానాబాద్,జనవరి 3 ( ప్రజా జ్యోతి ):

సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 5'6 తేదీ ఆది,సోమవారం నిర్వహించడం జరుగుతున్నదని నెహ్రు యువ కేంద్రం వాలంటీర్ తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ, వాలీబాల్,బ్యాట్మెంటన్, రన్నింగ్ రేస్, షార్ట్ పుట్ క్రీడలు నిర్వహించనున్నారు.ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్టులకి 4000 రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్,సెంట్రల్ ప్రభుత్వం చే జారీ చేయబడ్డ సర్టిఫికెట్స్ ఇవ్వబడును.వివరాల కొరకు రేషవేణి మహేష్ (7993604489 సత్యనారాయణ( +91 93965 40067 )సంప్రదించాలని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీసీ మహిళా సంక్షేమ సంఘం

### బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్.

కరీంనగర్ బ్యూరో, జనవరి 3, ప్రజాజ్యోతి,



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ చౌక్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి 194 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ మహిళ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని మొట్టమొదటి ఉపాధ్యాయురాలు స్త్రీలు చదువుకుంటేనే సమాజం బాగుంటదని దృఢ సంకల్పంతో తన భర్త జ్యోతి రావు పూలే ప్రారంభించిన పాఠశాల లోనే తొలి ఉపాధ్యాయురాలుగా విద్యనభ్యసించి ఈ దేశంలో ఉన్న వివక్షను తొలగించి స్త్రీజాతికి చదువు నేర్పిన గొప్ప వీరవనిత అని కొనియాడారు. ఆమె ఆదర్శలను నేటితరం మహిళలు గౌరవిస్తూ అన్నిరంగాలలో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, సంక్షేమ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు చుక్కల గంగాభవాని, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, బీసీ యువజన సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు "ఆది" పరామర్శ...



కోనరావు పేట జనవరి 3(ప్రజాజ్యోతి ):

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలంలోని మామిడిపల్లి,మరిమడ్ల గ్రామాలకు చెందిన బడుగు శ్రీనివాస్, ఎల్లాల లచ్చవ్వ,లక్కం లింబవ్వలు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..

### అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా..

ముతారం జనవరి ,03 (ప్రజా జ్యోతి )



మండలంలోని జిల్లెల పల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజేశం అనారోగ్యం చెంది కిడ్నీ వైద్య చికిత్సకు సంబంధించి లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు. నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష ఎల్ ఓ సి మంజూరు చేయించరు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు, గడ్డం రాజేశం కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..

## టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ యువజన సంఘం నాయకులు

### బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్

కరీంనగర్ క్రైమ్, జనవరి 3, ప్రజాజ్యోతి,



ఈమధ్య టూ టౌన్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సృజన్ రెడ్డిని శుక్రవారం బిసి యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ లు కలిసి సిఐ సృజన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం..



సిరిసిల్ల: జనవరి 3(ప్రజా జ్యోతి )

సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయులు సావిత్రీ భాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం మాట్లాడుతూ. సావిత్రి పూలే 1831వ సంవత్సరం జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. బాలికల విద్యతోనే సమాజ చైతన్యం సాధ్యం అంటూ బాలికల పాఠశాలలను నెలకొల్పి మహిళల హక్కులే మానవ హక్కులంటూ నినదించారని తన గమ్యం చేరుటలో ఎన్నో ఆటంకాలను అధిగమించి, సమాజ సేవకై అహర్నిశలు పరితపించారని, మూఢాచారాలపై పోరాటం సల్పిన వీరవనిత మనువాదాన్ని తిరస్కరించిన ధైర్యశాలి అని బాల్యవివాహాలను బహిష్కరించి, వితంతు వివాహాలనే ప్రోత్సహించారని, మహిళా సాధికారతే ధ్యేయంగా కృషి చేసి మహిళలు, బాలికలకు చదువులు నేర్పిన చదువుల తల్లి అని జాతీయ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు ఐన సావిత్రీ భాయి పూలే భారత జాతి సదా ఋణపడి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోల్ల మంజుల, ఐత సత్యనారాయణ, సామాల రమాదేవి, గూడూరు రవి కుమార్, పర్కాల రవిందర్, బాలే గంగాభవాని, సిరిపురం జ్యోతి, పల్లెవేని ఐలయ్య, జంగిటి బనుచందర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఎస్ వారి 2025 డైరీ, క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల ,జనవరి 3, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి నివాసం ఇందిరా భవన్ లో పి ఆర్ టి యూ టిఎస్ వారి క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 317 జీవోను 10 జోన్లుగా ఏర్పాటు చేయాలి సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది ఉపాధ్యాయులు ప్రాథమిక హక్కులో భాగమైనటువంటి విద్యా సదుపాయాలు కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంచి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి విద్యా కేంద్రాల పట్ల దృష్టి సేకరించాల్సిన ఆవిష్కృత ఉంది

ప్రాథమిక హక్కులో భాగమైనటువంటి విద్య దృష్టిలో ఉంచుకొని ఆనాటి యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా విద్య హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడం మనకు తెలియనిది కాదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత దశాబ్ద కాలం ఆశించిన మేరకు ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై దృష్టి కేంద్రీకరించి లేకపోవడంతోని మనం ఆశించిన ఫలితాలు పొందలేక పోయాం రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిర్లక్ష్యం చేసినటువంటి ఈ ప్రభుత్వ పాఠశాలలను విద్యా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలకు కావలసినటువంటి తరగతి గదులు కానివ్వండి వాష్రూమ్స్ విద్యుత్ సౌకర్యం వీటిని అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కొంత సమస్యను పరిష్కరింప చేసుకోవడం జరిగింది

దానితో పాటుగా బోధనకు కావలసిన ఉపాధ్యాయులకు ప్రధానంగా వారిలో ఉన్నటువంటి అర్హత కలిగి కూడా గత దశాబ్ద కాలం నుండి పదోన్నతుల పట్ల దృష్టి కేంద్రీకరించకపోవడం జరిగింది ఈ పదోన్నతులు ప్రక్రియను వారి అర్హత అనుగుణంగా కల్పించడంతోపాటుగా నియమాకులు 11,000 మంది ఉపాధ్యాయ నియామకాలు చేయడం జరిగింది ఈ సంవత్సరం చేసిన నియామకాలు కాకుండా భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఖాళీలు ఏర్పడిన ఆ ఖాళీలను భర్తీ చేసుకోవడానికి డీఎస్సీ ప్రక్రియ ప్రతి సంవత్సరం నిర్వహింప చేయబడే విధంగా అదేవిధంగా టెట్ సంవత్సరానికి 2 పర్యాయాలు నిర్వహింప చేయబడాలి గతంలో దానిపట్ల కూడా నిర్లక్ష్యం చేయడం జరిగింది

సర్వీస్ ప్రక్రియలకు సంబంధించి పి ఆర్ సి త్వరలోనే నివేదిక రావడం నివేదిక అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు కావలసినటువంటి జీతభత్యాల సవరణ కూడా చేయడం జరుగుతుంది 317 జీవో కేవలం స్పౌజ్ కే పరిమితం కాకుండా జోనల్ సిస్టంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం ఉమ్మడి కరీంనగర్ జిల్లా 4 జోనులు చేయడం జరిగింది కరీంనగర్ జిల్లాలో నూతన జిల్లాల ఏర్పాటు కంటే ముందు భోదన చేయడం జరిగింది నియామకాలు పొందడం జరిగిందో భవిష్యత్తులో మియా మాల్ పొందే అవకాశం ఏర్పడుతుందో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి సీనియర్స్ అందరూ సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి జిల్లా కేంద్రంవైపు మొగ్గుచూపుతారు జూనియర్స్ అందరూ నూతనంగా ఏర్పడిన జిల్లాలకు వస్తారు దీనితో రిటైర్మెంట్ ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఆప్షన్ పొందిన వారు తొందరగా పదవి విరమణ పొందుతారు దానితో అక్కడ ఉద్యోగ కల్పన అనేది ఎక్కువ లభిస్తుంది జూనియర్స్ పదవి విరమణ పొందే వరకు జాప్యం అవుతుంది దానితో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనపట్ల కొంత జాప్యం అయే అవకాశం ఉంది గత ప్రభుత్వ హయాంలో కూడా నేను సూచన చేయడం జరిగింది. మొన్నటి శాసన మండలి వేదిక ద్వారా కూడా సూచించాను దీనికి శాశ్వత పరిష్కారణ చూపెడితే బాగుంటుంది స్టేక్ హోల్డర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాలని ఉపాధ్యాయ సంఘాలని నిరుద్యోగ యువతని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఏ విధంగా ఉంటే బాగుంటుంది సలహా సూచనతో ముందుకు వెళ్తే బాగుంటుంది పాత ఉమ్మడి జిల్లాలను తీసుకుంటే పది జోన్లు అవుతాయి 5,5గా లేదా 6,4 మల్టీ జోన్లుగా ఏర్పాటు చేసుకోవచ్చు ఈ చాలా సార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాను మొన్నటి శాసనమండలి సమావేశంలో కూడా ఈ అంశాన్ని పేర్కొన్నాను ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ప్రజాపతినిధులుగా మనందరి బాధ్యత బోధకుల మీపై ఎంత బాధ్యత ఉందో ప్రజా ప్రతినిధిగా రాష్ట్ర పౌరుడిగా మాపై అంతే బాధ్యత ఉంటుంది మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఇప్పటికే తగు ప్రాధాన్యత ఇస్తున్నాం నాకు ఉన్న ఆలోచనతోని ఇప్పటికే ప్రతి పాఠశాలకు స్థలం సేకరించి స్వంత భవన సదుపాయం కలిగి ఉన్నాం అని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యూ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యూ ఎస్ నాయకులు వూటూరి మహేష్, బొమ్మ కంటి రవికుమార్, గోవర్ధన్ ప్రసాద్, సంధి శ్రీనివాస్ రెడ్డి, తోట రాజేష్, గున్న దుబ్బయ్య, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లా రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీరబత్తిని రాజగోపాల్, కుమార స్వామి, రవీందర్ వసంత రావు.

## అయోడిన్ లోపాలపై అవగాహన పెంచుకోండి

### మండల విద్యాధికారి భూమయ్య



**జగిత్యాల, జనవరి 03 ప్రజా జ్యోతి:**

మనం తీసుకొనే ఆహారంలో సమతుల్యత కోల్పోయి అయోడిన్ లోపం ఏర్పడుతుందని దీనిపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవాలని జగిత్యాల మండల విద్యాధికారి భూమయ్య అన్నారు. ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఐటీసి సహకారంతో స్మార్ట్ ఆశీర్వాద్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు అయోడిన్ లోపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్ ఈ వో భూమయ్య మాట్లాడుతూ మనం తీసుకొనే ఆహారంలో సరిపడా అయోడిన్ లేని ఉప్పు లభించక అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అయోడిన్ లేని ఉప్పు తీసుకోవడం తో గొంతు సంబంధిత, బుద్ధి మాంద్యం, శారీరక ఎదుగుదల సమస్యలు వంటి ఎన్నో సమస్యలు ఎదురౌవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి అయోడిన్ లోపలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అవగాహనకై చిన్న తెరపై స్లయిడ్స్ ను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం మేనేజర్ గుంటి రవికుమార్, రిసోర్స్ పర్సన్ వంశీ కృష్ణ, టీమ్ సభ్యులు రచన, సంధ్య, తిరుపతి, సంజన, అ పాఠశాల హెచ్ ఎమ్ చంద్రకళ, టీచర్లు బోయినిపెల్లి ఆనందరావు, సూర్య ప్రకాశ్, విద్యాదేవి, మల్లి ఖార్జున్, సంజీవయ్య, అరుణ, హరిత, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం




**జగిత్యాల బ్యూరో జనవరి 03 ప్రజా జ్యోతి:**

ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాల లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ సమాజంలో విద్య ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయవలసినదిగా కోరారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసే గ్రామీణ బడుగు బలహీన వర్గాల బాలికల విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ రాజు, సురేందర్ ,సాయి మధుకర్ అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్టా వారి ఆధ్వర్యంలో ఒలంపియాడ్ టెస్ట్

**జగిత్యాల , జనవరి 3, ప్రజా జ్యోతి:**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే పోటీలు ఈ సంవత్సరం జగిత్యాల అర్బన్ మండలంకు సంబంధించిన విద్యార్థులకు ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ మరియు ఎలక్యూషన్ పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పురాతన పాఠశాలలో కో కన్వీనర్లు అయిన మోటూరి శ్రీనివాస్, పల్లె శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని మండల విద్యాధికారి భీమయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ప్రారంభించారు ఈ కార్యక్రమంను ఉద్దేశించి విద్యార్థులకు ఏల్టా జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజశేఖర్ విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ పోటీలో కావ్యశ్రీ ,సోనుగౌడ్ ,రక్షిత ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలువగా ఎలాక్యూషన్ పోటీల్లో వర్షిని ,గీతిక ,ధనరాజ్ లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలవడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను నిర్వాహకులు మరియు వివిధ పాఠశాల నుంచి హాజరైన అందరిని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

